సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం । 9 । అక్టోబర్ । 2022

బొర్రా రోడ్డులో జారిపడిన కొండచరియలు

అనంతగిరి: బొర్రా గుహలకు వెళ్లే మార్గంలో కొండచరియలు జారిపడ్డాయి. వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు స్థానిక రైల్వేగేటు మలుపువద్ద శుక్రవారం రాత్రి రహదారిపై కొండచరియలు జారి పడడంతో పెద్ద వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి. దీంతో వాహనచోదకులు ఇబ్బందులకు గురయ్యారు. గుహలను తిలకించేందుకు వెళ్లిన పర్యాటకులు నిరాశతో



వెనుదిరిగారు. ఆటోలు, ద్విచక్ర వాహనాల రాకపోకలు కొనసాగాయి.

రంపచోడవరం సబ్‌కలెక్టర్‌గా శుభం భన్సాల్



రంపచోడవరం : రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా శుభం భన్సాల్‌ను నియమిస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన 2020 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ఇక్కడ ఇంతవరకు సబ్‌కలెక్టర్‌గా పనిచేసిన కట్టా సింహాచలం సీఆర్‌డీఏ అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు.

న్యూస్‌రీల్

ఏకలవ్య స్కూళ్లలో ఫేజ్-2 పనులకు రూ. 21.5 కోట్లు



రాజవొమ్మంగిలో నిర్మాణం పూర్తయిన ఏకలవ్య పాఠశాలలో ఓ భాగం

రాజవొమ్మంగి: రంపచోడవరం డివిజన్‌లోని రాజవొమ్మంగి, మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్స్ స్కూళ్లలో అభివృద్ధి పనులకు ఫేజ్–2 కింద రూ.21.5 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో అదనపు భవనాలు నిర్మించనున్నట్టు సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్(సీపీడబ్ల్యూడీ) ఏఈ సురేష్‌బాబు తెలిపారు. రాజవొమ్మంగి, మారేడుమిల్లి ఏకలవ్య పాఠశాలలకు గతంలో రూ.20 కోట్ల చొప్పున మంజూరు కాగా, వాటితో ఇప్పటికే భవన నిర్మాణాలు పూర్తయ్యాయి. తాజాగా మళ్లీ రాజవొమ్మంగికి రూ.17 కోట్లు, మారేడుమిల్లి పాఠశాలకు రూ.4.5 కోట్లు మంజూరైనట్టు సురేష్‌బాబు చెప్పారు. ఈ నిధులతో వివిధ నిర్మాణాలు చేపట్టనున్నట్టు తెలిపారు. నిర్మాణం పూర్తయిన బుట్టాయగూడెం, చింతూరు (కుందునూరు), రాజవొమ్మంగి ఏకలవ్య పాఠశాలల భవనాలు త్వరలో ప్రధాని నరేంద్రమోదీ చేతులమీదుగా ప్రారంభమయ్యే అవకాశముందన్నారు. ఆ దిశగా అన్ని ఏర్పాట్లు చేయాలని తమకు ఆదేశాలు అందాయని చెప్పారు.

అరకు మ్యూజియంలో షాపుల అద్దె తగ్గింపు

సాక్షి,పాడేరు : అరకులోయ గిరిజన మ్యూజియం షాపింగ్ కాంప్లెక్సులో దుకాణాల అద్దెలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నట్టు ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మ్యూజియం షాపింగ్ కాంప్లెక్స్‌లో షాపులు పొందిన యజమానుల అభ్యర్థన మేరకు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న షాపులకు రూ.10 వేల నుంచి రూ.8 వేలు, మొదటి అంతస్తులో షాపులకు రూ.8 వేల నుంచి రూ.6వేలకు అద్దె తగ్గించినట్టు పేర్కొన్నారు. ఎంపీడీవో, డీఈఈ ఆధ్వర్యంలో వేసిన కమిటీ అరకులోయలోని దుకాణాల అద్దెలపై సమగ్ర అధ్యయనం చేసి, ఇచ్చిన నివేదిక మేరకు మ్యూజియం షాపుల అద్దెలు తగ్గించినట్టు తెలిపారు. మ్యూజియం కాంప్లెక్స్‌లో షాపులు పొందిన యజమానులు వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించిన నాటి నుంచి తగ్గించిన అద్దెలు అమలు చేస్తామన్నారు. షాపు యజమానులు ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభించాలని సూచించారు. ప్రారంభించకపోతే వారి కేటాయింపులు రద్దు చేసి వేరేవారికి అప్పగిస్తామని పీవో పేర్కొన్నారు.

25 నుంచి కాఫీ పండ్ల సేకరణ



సమావేశంలో మాట్లాడుతున్న పీవో

సాక్షి,పాడేరు / చింతపల్లి రూరల్ : చింతపల్లి మ్యాక్స్ సొసైటీ ద్వారా ఈ నెల 25వ తేదీ నుంచి కాఫీ పండ్ల సేకరణ చేపట్టనున్నట్టు ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ తెలిపారు. చింతపల్లి ఎకో పల్పింగ్ యూనిట్‌లో శనివారం మ్యాక్స్ డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సేకరించిన కాఫీ పండ్లకు కిలో రూ.36గా ధర నిర్ణయించినట్టు చెప్పారు. ఈ ఏడాది ఐదువేల టన్నుల కాఫీ పండ్లు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. డిసెంబర్ నుంచి జీకే వీధి, జి మాడుగుల మండలాల్లో పల్పింగ్ యూనిట్లు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. గిరిజన కాఫీ రైతులు దళారులను ఆశ్రయించకుండా చింతపల్లి మ్యాక్స్ సొసైటీకి కాఫీ పండ్లు సరఫరా చేయాలని కోరారు. చింతపల్లి ఎకో పల్పింగ్ యూనిట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పీవో సూచించారు. ఈ కార్యక్రమంలో మ్యాక్స్ అధ్యక్షుడు కొండలరావు పాల్గొన్నారు.

ఒకటే మాట!
విశాఖే పరిపాలనా రాజధాని



మాట్లాడుతున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్, పాల్గొన్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ, ఎమ్మెల్యే అవంతి, మేధావులు, ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నేతలు



వికేంద్రీకరణ కార్యాచరణపై చర్చిస్తున్న నాన్ పొలిటికల్ జేఏసీ

- ఉద్యమాన్ని ఉధృతం చేయాలని నిర్ణయం
- అన్ని వర్గాలను కలుపుకొని పోరాటం
- 15న విశాఖలో భారీ ర్యాలీతో శ్రీకారం
- నాన్ పొలిటికల్ జేఏసీ స్పష్టీకరణ

సాక్షి, విశాఖపట్నం : ఒకటే మాట! విశాఖే పరిపాలనా రాజధాని. ఉత్తరాంధ్ర సహా రాష్ట్రాభివృద్ధికి వికేంద్రీకరణే శరణ్యం.. అంటూ నాన్ పొలిటికల్ జేఏసీ నిర్వహించిన సమావేశం గొంతెత్తింది. విశాఖ పాలనా రాజధాని కాకుండా అడ్డుతగిలే వారిపై ఉద్యమాన్ని ఉధృతం చేయాలని, ఇందుకోసం అన్ని వర్గాలను కలుపుకునిపోవాలని నిర్ణయించింది. వికేంద్రీకరణకు మద్దతుగా విశాఖ నగరంలోని ఓ హోటల్లో ఈ జేఏసీ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న వారంతా ఒకే తాటిపై నిలిచారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న మూడు రాజధానులకు సంఘీభావం తెలుపుతూ తీర్మానించారు. ఉద్యమ పథానికి శ్రీకారం చుడుతూ ఈనెల 15న విశాఖ డాబాగార్డెన్స్‌లోని అంబేద్కర్ సెంటర్ నుంచి మహా ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ వారం రోజులూ విశాఖకు పాలనా రాజధాని ఆవశ్యకత, ఉద్యమించాల్సిన తీరు తెన్నులపై ప్రజలు సహా వివిధ వర్గాల నాయకులు, ప్రతినిధులు, మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థులకు తెలియజేయాలని తీర్మానం చేశారు. భారీ ర్యాలీ తర్వాత ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి, అమరావతి రైతుల పేరిట జరుగుతున్న పాదయాత్రను తిప్పికొట్టేలా సమగ్ర ప్రణాళిక రూపొందించనున్నారు. ఆపై విశాఖ పరిపాలనా రాజధాని అయ్యేంత వరకు విశ్రమించకుండా ఉద్యమించాలని నిర్ణయించారు. ఉత్తరాంధ్ర సహా రాష్ట్రాభివృద్ధిని కాంక్షించే వారంతా విశాఖ పాలనా రాజధాని కావలిందేనంటూ సమావేశంలో పాల్గొన్న వారంతా ముక్తకంఠంతో నినదించారు. జై విశాఖ.. జైజై విశాఖ అంటూ చేతులెత్తి స్లోగన్లు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న వక్తలు ఏమన్నారంటే..

విశాఖ అభివృద్ధికి సీఎం జగన్ కంకణం..



విశాఖను పరిపాలనా రాజధానిగా చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కంకణం కట్టుకోవడం అభినందనీయం. దీని ద్వారా ఈ ప్రాంతంతో పాటు వెనకబడిన ఉత్తరాంధ్ర కూడా అభివృద్ధి చెందుతుంది. వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాలు బాగు పడతాయనడానికి దక్షిణాఫ్రికాయే నిదర్శనం. విశాఖ పాలనా రాజధాని ఆవశ్యకతపై ప్రజల్లో ప్రేరణ కలిగించడానికి సత్వరమే సమావేశాలు నిర్వహించాలి.

– ఎస్.రవీంద్ర, ప్రైవేటు విద్యా సంస్థల ప్రతినిధి, విశాఖ

రియల్ ఎస్టేట్ కోసమే వారి ఉద్యమం



అమరావతిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే టీడీపీ నేతలు రాజధాని ఉద్యమం, పాదయాత్రలు చేస్తున్నారు. అమరావతిలో మాజీ మంత్రులు సుజనా చౌదరి, నారాయణ వంటి వారికి భూములున్నాయి. వాటి విలువ పెంచుకోవడానికే నకిలీ ఉద్యమాలు చేస్తున్నారు. అమరావతి అభివృద్ధికి రూ.లక్షల కోట్లు కావాలంటున్నారు. చంద్రబాబు అంత సొమ్ము ఎక్కడ నుంచి తెస్తారు?

– టి.శాంతారాం, మత్స్యకార నాయకుడు.

పాదయాత్రతో ప్రాంతీయ విద్వేషాలు



అమరావతి రైతుల పేరిట జరుపుతున్న పాదయాత్రతో ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టాలని చూస్తున్నారు. వీరు తమ పాదయాత్రను ఆపి వికేంద్రీకరణతో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి సహకరించాలి. విశాఖ పరిపాలనా రాజధాని అయితే పొరుగున వెనకబడి ఉన్న విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలూ అభివృద్ధి చెందుతాయి. విశాఖ పాలనా రాజధాని కోసం దశల వారీగా పోరాటాన్ని ఉధృతం చేయాలి.

– గంట్ల శ్రీనుబాబు, అధ్యక్షుడు, వీజేఎఫ్

పాదయాత్రను అడ్డుకోవలసిందే



విశాఖను పరిపాలనా రాజధానిగా చేయడం కోసం జరిగే ఉద్యమంలో అన్ని వర్గాలతో పాటు రైతులను భాగస్వామ్యం చేయాలి. ఇందుకోసం ఆయా వర్గాలకు జేఏసీ నేతలు లేఖలు రాయాలి. ఉత్తరాంధ్ర, విశాఖలను నాశనం చేయాలని కోరుకుంటున్న వారిని ఈ జిల్లాలోకి ప్రవేశించకుండా అడ్డుకోవలసిందే.

–కొయ్య ప్రసాదరెడ్డి, ఏపీటీఎస్ మాజీ చైర్మన్


మొక్కల పెంపకంతో ఆదాయం



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, కలెక్టర్ సుమిత్ కుమార్

చింతపల్లి రూరల్: మొక్కల పెంపకం ద్వారా గిరిజన రైతులు ఆదాయం పొందవచ్చని కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. స్థానిక హార్టికల్చర్ నర్సరీలో శుక్రవారం కొబ్బరి, లిచీ, ఆవకాడ మొక్కలను ఆయన నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే మొక్కలను నర్సరీల్లో పెంచి, పంపిణీ చేస్తామన్నారు. మొక్కల పెంపకానికి గిరిజనులు ముందుకు రావాలని కోరారు. ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందని చెప్పారు. అవకాశాలను గిరిజనులు అందిపుచ్చుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో పీవో గోపాలకృష్ణ, ఎంపీపీ అనూషా దేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మోరి రవి తదితరులు పాల్గొన్నారు.

బొర్రాకు దసరా కళ
రెండు వారాల్లో రూ.34 లక్షల ఆదాయం



బొర్రా గుహలను తిలకిస్తున్న పర్యాటకులు

అనంతగిరి: మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన బొర్రాగుహలకు పర్యాటకులు పోటెత్తారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు భారీగా తరలివస్తున్నారు. గతనెల 26 నుంచి దసరా సెలవులు కావడంతో పర్యాటక ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. గత రెండు వారాల్లో బొర్రా గుహలను 41,734 మంది తిలకించగా, సుమారు రూ.34 లక్షల ఆదాయం వచ్చినట్టు మేనేజర్ గౌరీశంకర్ తెలిపారు. మండలంలోని సందర్శిత ప్రాంతాలన్నీ కళకళలాడుతున్నాయి. అరకు–విశాఖ ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న డముకు వ్యూపాయింట్ వద్ద మంచు అందాలను ఆస్వాదిస్తూ పర్యాటకులు ఫొటోలు, సెల్ఫీలు దిగుతున్నారు. వర్షాలకు కటికి, తాటిగుడ,సరియా జలపాతాలు ఉరకలేస్తూ పారుతున్నాయి. కాఫీ ప్లాంటేషన్ తదితర ప్రాంతాలు రోజూ సందడిగా ఉంటున్నాయి

బొర్రాను తిలకించిన పర్యాటకులు, ఆదాయం వివరాలు

సెప్టెంబర్ తేదీ	పర్యాటకులు	ఆదాయం (రూ.)	అక్టోబర్		
25	1620	1.12లక్షలు	1	3408	2.30 లక్షలు
26	1419	0.97లక్షలు	2	5595	3.79 లక్షలు
27	1640	1.10 లక్షలు	3	6213	4.23 లక్షలు
28	1820	1.23 లక్షలు	4	6522	4.42లక్షలు
29	2409	1.61లక్షలు	5	4672	3.19లక్షలు
30	2683	1.80లక్షలు	6	4955	3.83 లక్షలు
			7	5300	4లక్షలు

నేడు వికేంద్రీకరణకు మద్దతుగా సమావేశం
హాజరుకానున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి అమర్‌నాథ్

సాక్షి,పాడేరు : వికేంద్రీకరణకు మద్దతుగా ఆదివారం స్థానిక కాఫీహౌస్‌లో ప్రజా సంఘాలతో సమావేశం జరగనుందని, దీనికి జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర ఐటీ,పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ హాజరవుతున్నారని ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలిపారు. ఉదయం 11గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, అరకులోయ, రంపచోడవరం ఎమ్మెల్యేలు చెట్టి పాల్గుణ, నాగులపల్లి ధనలక్ష్మి, జెడ్పీ, జీసీసీ చైర్‌పర్సన్‌లు జల్లిపల్లి సుభద్ర, డాక్టర్ శోభ స్వాతిరాణి, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు తదితరులు హాజరవుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశానికి అన్ని వర్గాల ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు, వైఎస్సార్‌సీపీ నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె కోరారు.

మూడు రాజధానులతో సర్వతోముఖాభివృద్ధి

- నేటి అఖిలపక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలి
- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



అరకులోయలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పాల్గుణ

అరకులోయ రూరల్: మూడు రాజధానులతో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తెలిపారు. మూడు రాజధానులకు మద్దతుగా జిల్లా కేంద్రం పాడేరులో ఆదివారం అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. పాలనా వికేంద్రీకరణ ఆవశ్యకతను వివరిస్తూ పార్టీ శ్రేణులు, వర్తక సంఘ నాయకులతో పట్టణంలో శనివారం ఆయన విస్తృతంగా ప్రచారం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అఖిలపక్ష సమావేశం విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్న సదుద్దేశంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనా వికేంద్రీకరణకు చర్యలు చేపడుతుంటే రాజకీయ లబ్ధికోసం ప్రతిపక్ష నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. మూడు రాజధానులపై చర్చించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా, ఉద్యోగ, విద్యార్థి సంఘాలు,స్వచ్ఛంద సంస్థల సభ్యులు, మేధావులతో కలిసి అఖిలపక్షం సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. అందరూ విధిగా పాల్గొని అభిప్రాయలు తెలపాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ఉషారాణి, వైస్ ఎంపీపీ రామన్న, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి శ్రీను, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎడతెరిపి లేకుండా వర్షాలు
ఉధృతంగా ప్రవహిస్తున్న గెడ్డలు



చీడిపుట్టు వంతెనపై వరద నీటిలో చిక్కుకున్న ఆటో



ఉధృతంగా ప్రవహిస్తున్న మత్స్యగెడ్డ

సాక్షి, పాడేరు/హుకుంపేట/డుంబ్రిగుడ: అల్పపీడనం ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో జనజీవనానికి అంతరాయం ఏర్పడింది. గెడ్డలు,కొండ వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. హుకుంపేట మండలం చీడిపుట్టు గ్రామం వద్ద గల గెడ్డ నీరు వంతెనపై నుంచి ఉధృతంగా ప్రవహించింది. హుకుంపేట నుంచి చీడిపుట్టు వైపు వెళుతున్న ఆటో శుక్రవారం రాత్రి వంతెనపై వరద నీటిలో చిక్కుకుపోయింది. మిగతా వాహనాల చోదకులు ఆటోను వెనక్కు లాగడంతో డ్రైవర్ ప్రమాదం నుంచి బయపడ్డాడు.డుంబ్రిగుడ మండలంలోని సంపంగి, చాపరాయి, చంపపట్టి గెడ్డలు పొంగిప్రవహిస్తున్నాయి. గెడ్డలు ప్రమాదకరంగా ప్రవహిస్తుండడంతో ఆవల గల మారుమూల గ్రామాల గిరిజనులు ప్రయాణాలు మానుకున్నారు. మత్స్యగెడ్డలో వరదనీరు అధికమవడంతో జోలాపుట్టు రిజర్వాయర్‌కు ఇన్‌ఫ్లో పెరిగింది. హుకుంపేట,ముంచంగిపుట్టు వారపు సంతల్లో గిరిజనులు,వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు.

వర్షపాతం వివరాలు

జిల్లా వ్యాప్తంగా 191 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు కలెక్టరేట్ అధికారులు తెలిపారు. అనంతగిరిలో 32.4, చింతపల్లిలో 28.4, రాజవొమ్మంగిలో 17.4, కొయ్యూరులో 16.8, జి.మాడుగులలో 14.2, జి.కె.వీధిలో 14.2, డుంబ్రిగుడలో 12.8, పాడేరులో 9.8, గంగవరంలో 9, అరకులోయలో 5.8, పెదబయలులో 5.6, హుకుంపేటలో 5.4, ఎటపాకలో 4.6.మారేడుమిల్లిలో 3.4, కూనవరంలో 3.4, దేవీపట్నంలో 2.8, వీఆర్.పురంలో 2.8, ముంచంగిపుట్టులో 2.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

పాపికొండల పర్యాటక బోట్ల తనిఖీ



పోచవరం బోట్ పాయింట్ వద తనిఖీ చేస్తున్న ఏపీటీడీసీ జీఎం నాగేశ్వరరావు

వీఆర్‌పురం/కూనవరం: పోచవరం,కూనవరం బోటు పాయింట్ల వద్ద శనివారం పాపికొండల పర్యాటక బోట్లను ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ పి.నాగేశ్వరరావు తనిఖీ చేశారు. ముందుగా కూనవరం బోటు పాయింట్ వద్ద తనిఖీ చేశారు. బోటు వెడల్పు,ఇంజిన్ సామర్థ్యం,ఇన్సూరెన్స్, లైసెన్స్‌లను పరిశీలించారు. పోచవరం బోటుపాయింట్ వద్ద మరికొన్ని బోట్లను తనిఖీ చేశారు. మొత్తం 17 బోట్లను తనిఖీ చేశామని, నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని నాగేశ్వరరావు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏపీటీడీసీ జాయింట్ మేనేజర్ పవన్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ గంగబాబు పాల్గొన్నారు.

సండే క్లాసిఫైడ్స్

Automobiles

VEHICLES FOR SALE

■ అశోక్ లైలాండ్ 12 టైర్ల మోడల్ 2011(15), 14 టైర్ల మోడల్ 2013 (15), 22 టైర్ల ట్రాలీలు మోడల్ 2009 (5) అన్ని ఓపెన్ బాడీలు గల లారీలు అమ్మబడును. సంప్ర॥ 9381785067 [Y-1078549]

Education

■ A.P పారామెడికల్ డిప్లొమా కోర్సులకు DMLT, DIMT, DOA, DMSM & OT, DMPHA (Male) అడ్మిషన్ కొరకు మదర్ థెరిస్సా, చోడవరం. ఫోన్ : 80195 12349 [V-791904]

■ డిగ్రీ, PG, MBA, MCA, డిగ్రీ రెగ్యులర్ చదివిన డిస్‌కంటిన్యూ లేదా ఫెయిలైన సబ్జెక్ట్స్ A.U. డిస్టెన్స్ ద్వారా ఒకే సం॥ పూర్తి చేసుకొనే అవకాశం. 10th, ఇంటర్, ఒన్‌సిట్టింగ్ 100% పాస్. ఫోన్ : 77801 72539, 98852 21640 [V- 5241]

COACHING

■ GATE EXAM - 2023 / 2024 ONLINE Coaching With Study Material and Practice Tests. First 50 Students Will Get 50% Fees Discount. Vishwa estd.2005 by IIT Alumni. For Registrations. Contact : (044) 22501245, 63742 44262. [N-1168239]

HOME TUTIONS

■ "AIMS Home Tuitions" LKG-XII (ICSE / CBSE / SSC) Inter (MPC / Bi.PC / MEC) IIT-JEE / NEET / B.Tech (All Br.) / Diploma / MBBS / CA-CPT. Ph : 92475 18007 [V- 1523]

■ S.S.HOme Tutions LKG - PG SSC / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, + 1, +2), Dip & B.Tech (all Bran). Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 3348]

Real Estate

అమ్మకం

■ రావికమతం మండలం గొంప గ్రామంలో తారు రోడ్డుకు సమీపంలో సుమారు 30 ఎకరముల మామిడి తోట అమ్మకంనకు కలదు. ఫోన్ : 98494 90111, 96526 66699 [V- 595]

BUILDING & CONSTRUCTIONS

■ 2 BHK- 850 Sft - Flats for sale in Bhimili. మరియు కనీసం 6 గురు కలసి గ్రూప్ సభ్యులకు, మీకు నచ్చిన ప్రాంతంలో, మీకు నచ్చిన విధంగా గ్రూప్ హౌస్ సరసమైన ధరలలో నిర్మించి ఇవ్వబడును. ఫోన్ : 70953 91999, 90320 14857 [V- 2007]

CONSTRUCTIONS

■ మీకున్న స్థలంలో ఇల్లు కట్టించి ఇవ్వబడును. నీళ్ళ బోర్ నుండి గృహప్రవేశం దాకా సీలింగ్, పుట్టీ అన్నిటితో కలిపి. ఫోన్ : 97055 85003 [V- 5258]

FLAT FOR SALE

■ Ready to occupy East Facing Luxury Flat 1080 Sft. 2 BHK with Car parking + Lift at Visalakshi Nagar @ 5,000/- per Sft. Ph : 77029 10936, 63024 55349 [V- 791794]

■ కొత్త 3 BHK & 2 BHK ఫ్లాట్స్ గాజువాక హైవే, వేపగుంట, వడ్లపూడి లలో అతి తక్కువ ధరలకు – బిల్డర్. ఫోన్ : 89779 99861, 95507 92290 [V-1515]

■ 1650 Sft East Facing G+2 1 k.m From Pendurthi 40 feet Road. Cont : 80740 10807, 63025 96971 [V-791228]

■ Ready to Occupy E&W 2 Bed New Flats with Ceiling Kitchen Cabinets Geysers in Bathrooms Nr Ushodaya Jn MVP Colony. 9059182455 [H-783557]

■ 2 BHK 1150 Sft @ Satyam Jn, Near Highway East and West Facing With World Class Facilities. Ph : 98566 31234, 98566 21234 [V-594]

■ 920 Sft 2 BHK సెమీ ఫర్నిష్డ్ న్యూ ఫ్లాట్స్ రెడీ ఫర్ సేల్ సరసమైన ధరలలో లభించును. వెస్ట్ ఫేస్, Y జంక్షన్ గంగవరం పోర్ట్ రోడ్డు, పాత గాజువాక, Two lifts. ఫోన్ : 80746 87749 [V- 778201]

■ 3 BHK 1780 Sft 1680 Sft @ Yendada East and West and North Facing Ready to Move. Ph : 98566 31234, 98566 21234 [V-596]

■ Siripuram నందు 2868 Sft East Face, Sea View, Luxury Flats అమ్మకమునకు కలవు. ఫోన్ : 88972 83810, 94405 48219 [V- 586]

■ 3 BHK Flats 1250 Sft North and South Face with Super Deluxe Facilities For Sale at P.M. Palem. Ph : 95054 86 86791, 81420 95751 [V-567]

■ New 2 BHK Deluxe flat for sale Opp : Nelamma Vepachettu (Kuncha residency) 3rd Floor Lift Facility Available. Ph : 88856 12529 [V- 791249]

■ 3 BHK 1750 Sft N/F Flats Nr Saradapetam, Chinnamusidiwada Each Floor 1 Flat 5 Floors, UDS 53.5 Sq.y 60 ft Road. Ph : 79952 23333, 98853 16173 [V-946]

■ విశాఖపట్నం, PM పాలెం, YSR స్టేడియం 6వ గేటు దగ్గర ASR లే అవుట్‌లో, 3BHK, 1505 Sft., ఫస్ట్‌ఫ్లోర్ ఫ్లాట్ కార్ పార్కింగ్ & జనరేటర్ సౌకర్యంతో అమ్మకం. ✆ : 63009 58545, 80085 64954 [R-242]

■ Flats for Sale. MVP Colony. 2BHK 1000 Sft, 1BH 700/300 Sft, West Facing, Car Parking, Lift, Direct Parties Only. 8919106114 [G-5291]

■ Super Deluxe 3 BHK 1800 Sft. Fully Furnished west facing Flat for sale Balaji Nagar, Siripuram. Contact : 99898 79797 [V- 791247]

■ 2,3 BHK Deluxe Flats for Sale, Putty Lift, Carparking, Generator PM Palem, 2nd bus Stop, VSP. Ph : 95025 99998 [V-5227]

■ సుజాతనగర్ BRTS మెయిన్‌రోడ్ నుండి 1 కి.మీ.లో అండర్ కనస్ట్రక్షన్‌లో ఉన్న 850 E/F, 815 N/F, 685 E/F Sft ఫ్లాట్స్ అమ్మకం. సంప్ర : 92463 22234, 80197 32899 [V-1177]

■ S/F, 3 Years old, 1500 Sft, 2 BHK Flat Fully Furnished, Near Bakkannapalem Bus Stop, Madhurawada. Cont : 99859 97544 [V-5229]

■ Luxury Flat for sale in Meghana Royal towers, Chinna waltair, near Kurupam circle. Call : 8977906699 for details. [WB-33256]

■ ఇండిపెండెంట్ ఫ్లాట్స్ 2 bhk, 970 sft పూడిమడక రోడ్ HP పెట్రోల్‌బంక్ దగ్గర, అచ్యుతాపురం 5ఫ్లోర్స్, 5 ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. 8074141776 [G-5347]

HOUSE FOR SALE

■ గోపాలపట్నం, యల్లపువాని పాలెం 150 గజాలలో ఇల్లు కట్టి అమ్మబడును. నార్త్ & సౌత్ ఫేసింగ్, లోన్ సౌకర్యం కలదు. 30 అ॥ రోడ్డు & కాంపౌండ్ వాల్. ఫోన్ : 82473 55020, 90307 63424 [V-2000]

■ House for sale 565 Sq.yds 10,000 Sft Madhavadhara VUDA Colony, A to Z Real Estate Consultancy. Ph : 95421 56666 [V- 3349]

■ Duplex Villas For Sale at Anakapalli Near Amal Collage. Anandini Home & "Price" Start From 45 Laks Onwords Including GST. Contact : 98480 39898, 63029 64854 [V- 780413]

■ గాజువాక - అచ్యుతాపురం బార్క్ జం॥ VMRDA గేటెడ్ కమ్యూనిటీ లే ఔట్స్‌లో ఓపెన్ ఫ్లాట్స్ 133, 167, 200 చ॥గ॥ & ఇండివిడ్యువల్ ఇల్లు కట్టించి ఇవ్వబడును. బ్యాంక్‌లోన్ సౌ॥ కలదు. ఫోన్ : 76720 16183 [V-1317]

■ ఇండిపెండెంట్ ఇల్లులు 55 లక్షల నుంచి, గ్రూప్‌హౌస్ Flats 20 లక్షల నుంచి, Open Plots 4 లక్షల నుంచి విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం సిటీలకు సమీపంలో (సైట్స్ ఓనర్). సెల్ : 88744 82518, 78619 73288 [V- 1322]

■ పెందుర్తి, అక్కిరెడ్డి పాలెం 127 చ॥గ॥ 2 B/R రెడీటు ఆక్యుపై, కార్ పార్కింగ్ & 140 చ॥గ॥ G+1 కట్టి ఇవ్వబడును. S/F 30' రోడ్, లోన్ సౌకర్యం. ఫోన్ : 99493 47651, 85229 04114 [V- 791239]

■ VUDA 85 Sqyds లో కొత్తగా నిర్మిస్తున్న G+1 ఇల్లు అమ్మకానికి కలదు. 200 Sqyds పులగానిపాలెంలో ఖాళీస్థలం అమ్మకంనకు కలదు. ఫోన్ : 89199 76801, 84990 90433 [V- 791245]

■ Kancharapalem Nr. NH-5, NE Corner 9 BHK & 3 Shops, 222 Sq. Yds (Car & Bike Parking) 2 Floors + Pent House, 40 Feet Road. Ph : 93931 01278, 91828 23088 [V- 791246]

LAND FOR SALE

■ Land for sale : Rambilli Navelbase 100 feet road facing Commercial 10 cents. Ph : 95429 23234 [V-770447]

■ R తాళ్ళవలస పెట్రోల్ బంకు ఎదురుగా దొరతోట వెళ్ళే తారు రోడ్డుకి ఆనుకొని కమర్షియల్ స్థలం 1000 గ॥ 400గ॥ E.F., Rs.30 వేలు గ॥. సంప్ర: 9989533457 [P-1222403]

■ కొత్తవలస : 50 సెంట్లు, 20 సెంట్లు కమర్షియల్ స్థలం మరియు 2.6 ఎకరాలు మామిడి, టేకు తోట విశాఖ - అరకు రోడ్డులో గోల్డ్‌స్టార్ జం॥ నందు అమ్మకానికి కలదు. ఫోన్ : 95424 90752, 08913 561041 [V- 9691]

PLOT FOR SALE

■ తగరపువలస Y- జంక్షన్ డైరెక్ట్ నేషనల్ హైవే ఫేసింగ్ లోన్ సదుపాయం కలదు. VMRDA అప్రూవ్డ్ సంప్రదించండి. ఫోన్ : 94406 01463, 80997 77156 [V-5266]

■ అచ్యుతాపురం SEZ రోడ్ HDFC బ్యాంకు దగ్గర 3 నుండి 10 సెంట్లు వరకు ఇళ్ళ స్థలములు అమ్మకంనకు కలవు. 33 ఫీట్ రోడ్. ఫోన్ : 98666 66595, 77020 54222 [V-1503]

■ గుర్ల హైవేకి 300 మీటర్ల దూరంలో 100 గజాలు, రూ.5,00,000/-. కేవలం రూ.3,20,000/- చెల్లించి మిగతాది నెలకి రూ. 15,000/- చొప్పున కట్టుకోవచ్చు. ఫోన్ : 91108 20789 [V-1520]

■ Thagarapuvalasa Avanthi College Nr. NH 150 Mts, VUDA L.P. 322 Sq. 40 x 62, E/F, Sq : 18,000/- Apartments Area. Ph : 63010 90158 [V- 592]

■ M.V.P. Sector - 11, VUDA Layout, N/F, 167 Sq, 30 Feet Road, 30x50, Sq : 98,000/- Negotiable, S/Kaluva. Cont : 63010 90158 [V- 593]

■ డైరెక్ట్ కంపెనీ సేల్ : వైజాగ్ తగరపువలసకు దగ్గరలో & పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న పరవాడ, అచ్యుతాపురం, దువ్వాడ దగ్గరలో VUDA ప్లాట్స్ స్పెషల్ ఆఫర్‌తో కలవు. ఫోన్ : 80086 54231 [V-9687]

■ దసరా బంపర్ ఆఫర్ : అరకురోడ్డు సంతపేట జం॥ చందులూరు (గ్రా)ను ఆనుకొని అన్ని సదుపాయాలతో LP నెం కల్గిన ఉడా అప్రూవ్డ్ లే అవుట్‌లో ప్లాట్లు తక్కువ ధరకే కలవు. ఆఫర్ కొద్ది రోజులు మాత్రమే. ఫోన్ : 98485 53615 [V-2256]

■ పెందుర్తికి 4 కి.మీ దూరంలో గండిగుండం 6 లైన్ హైవేకి అతి చేరువలో VMRDA ప్లాట్లు అమ్మకమునకు కలవు. Loan సదుపాయం కలదు. ఫోన్ : 90008 30026 [V- 5269]

■ Rushikonda - Bheemili Beach Road, Chepaluppada (V), 200, 300 Sq.yds. Plots No IT Sez, Ins Kalinga Ramanaidu Studio, GITAM College. Ph : 88229 09999 [V- 2264]

■ GVMC పరిధిలో 116 గజాలు – 5 లక్షలు, 167, 200, 400 గజాలు బిట్లు కలవు. స్టీల్‌ప్లాంట్‌కి 7 కి.మీ.లో స్పాట్ రిజిస్ట్రేషన్, EMI కలదు. ఫోన్ : 73864 14017 [V- 770433]

■ Spot Registration VMRDA & RERA Approved Plots sale at Santhapeta, Nr. Kothavalasa with All good world Class Amminities. Ph : 99492 33989 [V- 791952]

■ సింహాచలంకి 5 కి.మీ., విశాఖ R.T.C కాంప్లెక్స్ 19 కి.మీ., ఆరిలోవ హెల్త్ సిటీ 8 కి.మీ., పెందుర్తికి 4 కి.మీ లలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు ఇండ్ల స్థలాలు. ఫోన్ : 77990 97519 [V-2255]

■ 471 Sq.yds East Facing, VUDA Plot For Sale in DATLA Homes, Cheepuruvalasa Panchayat, Kothavalasa. Ph : 90309 44896, 99120 87899 [V- 1498]

■ గండవరం రెవిన్యూ పద్మనాభం (మం) కొత్తకొవ్వాడ గ్రామం. హైస్కూల్ దగ్గరలో DTCP లే అవుట్ నందు N/W కార్నర్ 266 చ॥గ॥ అమ్మకంనకు కలదు. ఫోన్ : 94941 19636, 73867 97500 [V- 791243]

■ HYD to ముంబై హైవే రోడ్ సదాశివపేట, వికారాబాద్ మెయిన్‌రోడ్ ఫేసింగ్స్ 128+12 ఎకరాలు, DTCP ప్లాట్లు కలవు. 10 Lakhs ఇన్వెస్ట్‌మెంట్ 30 వేలు రెంటల్స్ ప్రతి నెల. సెల్ : 96037 78555 [R-246]

■ 2లక్షలకే 50 వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి, 5 లక్షలకే వుడా ప్లాట్లు @ కొత్తవలస. ఫోన్ : 88852 87788 [V- 791844]

■ ఆనందపురం జంక్షన్‌కి దగ్గరలో 1000 చ॥గజం స్థలం E/F 30feet రోడ్డుకు ఆనుకొని అమ్మకమునకు కలదు. గజం : 9,600 నో మీడియేటర్. ఫోన్ : 99121 04143, 95422 17999 [V-9716]

■ దసరా బంపర్ ఆఫర్ రాజమండ్రిలో ఇండివిడ్యువల్స్, డూప్లెక్స్‌లు, విల్లాలు, ఓపెన్‌ప్లాట్లు మరియు అపార్ట్ మెంట్స్ గ్రూప్ హౌస్‌లు అతి తక్కువ ధరలో మా పర్యవేక్షణలో కట్టించి యివ్వగలము. "అగ్రిమెంట్ చేసుకునే ప్రతి ఒక్క కస్టమర్‌కి" ఎలక్ట్రికల్ బైక్ గిఫ్టుగా ఇవ్వబడును. 80% లోను సదుపాయంకలదు. ఈ ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. ✆ : 84999 69606, 63030 35126 [R-5302]

■ ఫీనిక్స్ వ్యాలీ 70 ఎకరాలలో మీ ప్లాట్‌తో అగర్‌వుడ్, బర్డీ కర్పూరం సొంతం చేసుకోండి. దేవరాపల్లి, గరిసింగ్, వైజాగ్. ఫోన్ : 83414 80629, 83319 08077 [V-7261]

■ 8 లక్షలకే 240 గ॥ ఫామ్ హౌస్ స్థలం 18 శ్రీగంధం మొక్కలు (90 లక్షల ఆదాయం)తో విశాఖ సిటీకి 40 కి.మీ. వేపాడలో 200 ఎకరాల్లో శాండిల్ వుడ్ ప్రాజెక్ట్‌లో ప్లాట్లు అమ్మకం, దసరా ప్రత్యేక ఆఫర్ ఫ్రీ రిజిస్ట్రేషన్. సంప్ర : R.K. ఫోన్ : 99129 18899 [V- 2262]

■ భోగాపురం గుంపం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు 13 కి.మీ దగ్గరలో VMRDA అప్రూవ్డ్ లే అవుట్‌లో ప్లాట్లు @ 8500/- P.S.Y. ఫోన్ : 83414 80629, 83319 08077 [V-7262]

■ Plot for sale KVR Estates Tagarapuvalasa Near Oakridge international School North facing 433.4 sq yards Square yard price Rs 21000. Ph no 9866164376 [HA-5426]

TO - LET

■ Gated 2000 sq.ft 4Bhk 4 bat Parks full CupBoards near VIMS Hosp NH-16 Call: 9494484488. [WB-30960]

SITE FOR SALE

■ 1 ఎకరా 60 సెంట్లు Land 2 Bed room గెస్ట్‌హౌస్‌తో కలిపి అమ్మకానికి కలదు. Including కాంపౌండ్ వాల్ E/F, మోటార్ సదుపాయం ఉంది. Location - అలమండ సంత హైవే ప్రక్కన. ఫోన్ : 94404 31853 [V- 791787]

WATER PROOFING

■ P.S. Water Proofing Solutions. Slab Leakages, Bathroom floor Leakages, pest Control, all bulding Water Proofing Solutions. Ph : 98484 79406, 80084 55377 [V- 780460]

Services

BUSINESS OFFER

■ స్త్రీ/పు మీ ఆఫీసు/ ఇంటి వద్దే 10 సం॥ల జాబ్ బిజినెస్ కెరియర్ ప్లాన్ ద్వారా ప్రతి నెల జీత భత్యాలు + 10 సం॥ల వరకు ఫిక్స్‌డ్ ఆదాయంతో మీ జీవిత లక్ష్యాలను సాధించండి! 7013544075 / 7386036562. [H-783749]

■ Invest Forex Trading with Land Security Good Monthly Returns 9962111129. [IA-7029]

■ వెస్ట్రన్‌గ్లోబల్ ట్రేడర్స్ జీరో మార్కెట్ రిస్క్‌తో అత్యుత్తమ పెట్టుబడి ప్రణాళికలు ISO సర్టిఫైడ్ కంపెనీతో రోజువారి డబ్బు సంపాదించండి. ఫోన్ : 7288821115/1116. [HA-2742]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్&LED మిషిన్స్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్ : 9310515624, 8800496710. [IA-093]

CHANGE OF NAME

■ I, Nistala vk Jayalakshmi W/o No. 14634432P Havildar Andukuri Rama Jogarao R/o:3-212,Sriram Nagar colony, Chodavaram vskp (Dt) A P-531036 changed my name as Andukuri vk Jayalakshmi vide Affidavit date 21/09/2022 sworn before Notary vskp A P -530003. [HA-5422]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 980]

HEALTHCARE

■ పక్షవాతము చికిత్స పసరు మందు నెల్లూరు జిల్లా నందు పక్షవాతం, నరాల బలహీనత, మూర్ఛ, నడుము, మెడ, మోకాళ్ళు, మణికట్టు నొప్పులకు మందు ఉచితంగా ఇవ్వబడును. 89198 65981. [NA-2759]

MECHINERY FOR SALE

■ శివం పాలీ బ్యాగ్స్ మా వద్ద మంచి రన్నింగ్ కండిషన్ గల గన్ని బ్యాగ్స్ యూనిట్ అమ్మకానికి కలదు. ఫుల్లీ ఆటోమెటిక్ మిషనరీ సెల్: 9441914165, 6302480339 [S-875195]

OLD AGE HOME

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 791847]

■ వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరఫి మరియు మీ ఇంటివద్దకే సేవలు. మురళీనగర్. సెల్: 96404 28395 [V- 791848]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1513]

■ శ్రీ బాలాజీ GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగు పొరుగు వారికి ఎటువంటి దుర్వాసన, అసౌకర్యం లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 93838 [V-1512]

■ (స్వచ్ఛభారత్ సెప్టిక్ క్లీన్) హైటెక్ మిషన్‌తో అతితక్కువ ఖర్చుతో ఎటువంటి దుర్వాసన, అసౌకర్యం లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 99883 39490, 91829 10245 [V-770450]

T.V. REPAIR

■ 93901 94160 SK ఎలక్ట్రానిక్స్ Enggచే. మీ ఇంటి వద్దనే TV, LCD, LED, A/C, ఫ్రిజ్, వాషింగ్ మిషన్స్, మైక్రోఓవెన్, అన్ని కంపెనీలు రిపేరు చేయబడును. 5 సం॥లు వారంటీ. [V-5261]

WATTER BOTTLE FOR SALE

■ 200 ML, 500 ML, 1 లీటర్ ఖాళీ వాటర్‌బాటిల్స్, 1 to 5 కేజీల పెట్‌జార్స్ అమ్మబడును. దాక్షాయనీ ఎంటర్‌ప్రైజెస్, సబ్బవరం, విశాఖపట్నం. సంప్ర : 92466 73359 [V- 791902]

Wanted

■ SKML Groups సంస్థ నందు పని చేయుటకు పర్సనల్ అసిస్టెంట్స్ కావలెను. వయస్సు 19 - 35 సం॥లు (Only Female). Interview Date : Monday 8am to 5pm. ఫోన్ : 88862 22715, 93466 73053 [V-778118]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి పార్ట్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 10,000– 15,000 వరకు సంపాదించే అవకాశం. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. 9059509586 [G-782199]

■ NRI ల తల్లిదండ్రులను మరియు వృద్ధులను వారి ఇంటివద్దనే వుంటూ వారి అన్ని పనులను చూసుకొనుటకు, కేర్‌టేకర్స్ ఆయాలు, హెల్పర్లు కావలెను. Sal : 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561 [B-510]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి, పార్ట్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ ప్రతి రోజూ రూ. 500 నుండి రూ. 600 వరకు సంపాదించే అవకాశం. డైలీ పేమెంట్స్, ఫ్రీ బుక్‌లెట్ కొరకు సంప్ర : 9985782069. [A-3001]

■ Wanted Marketing Executives, Managers, Financial Advisers @ GAJUWAKA. Ph : 93464 10329 [V- 1524]

■ Wanted Female B.Tech Civil Autocad work అనుభవం ఉన్నా లేకపోయినా పర్వాలేదు. ఫోన్ : 7799743434, 70938 18454 [V- 791796]

■ విశాఖపట్నం నందు లాడ్జిలో పనిచేయుటకు రిసెప్షనిస్టు (M), రూమ్ బాయ్ (M)/ హౌస్ కీపింగ్ (F) కావలెను. ఫోన్ : 92462 34599 [V- 2004]

■ ప్రముఖ MNC కంపెనీలో పనిచేయుటకు టెలీకాలర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం & ఇన్సెంటివ్ ఇవ్వబడును. ఫోన్ : 83096 32249 [V- 1336]

■ సిటో నిధి లిమిటెడ్ Quasi Bank వేపగుంట - వైజాగ్ బ్రాంచ్‌లో బిజినెస్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్‌లో పనిచేయుటకు Inter / Diploma / Degree అభ్యర్థులు (Age : 38y; M/F) 15-10-2022 (శనివారం) రోజు TKR Complex, Vepagunta Jn, Vizag లో జరుగు ఇంటర్వ్యూకు హాజరు కాగలరు. ఫోన్ : 93929 15966 [V- 1338]

■ లేడీస్ టైలర్లు కావలెను. చుడీదార్స్ – ఫ్యాన్సీ డ్రస్సులు – బ్లౌజులు కుట్టుటకొరకు. ఫోన్ : 80085 36020 [V- 9738]

■ రుషికొండ ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను మరియు ఎక్స్‌సర్వీస్ మెన్స్ కూడా కావలెను. PF, ESI కలదు, మంచి జీతం కలదు. ఫోన్ : 72078 98535, 86860 31666 [V- 9739]

■ ప్రముఖ బ్యూటీ సెలూన్ నందు పనిచేయుటకు 30 సం॥లోపు గల ఫిమేల్ హెల్పర్స్ కావలెను. జీతం : 16,000/–, ఫోన్ : 88850 31364. Quali : Inter, Location - Vizag [V- 791810]

■ స్వయం ఉపాధి శిక్షణ తక్కువ పెట్టుబడితో ఇంటివద్దనే ఉంటు దీపారాధాన వత్తులు మరియు ప్యాకింగ్ చేస్తూ నెలకు 12వేలు నుంచి 25 వేలు ఉచిత ట్రైనింగ్ మరియు Cotton wicks mechines మరియు Raw మెటీరియల్ అమ్మబడును. ఫోన్ : 90304 27839, 90324 21867 [V-791793]

■ Camliqa కంపెనీ నందు బ్యూటీ ప్రొడక్ట్స్ డోర్ టు డోర్ సేల్స్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. Age : 18-35, Exp : No, Qlf : 10th Pass, శాలరీ + అలవెన్స్ + ఇన్సెంటివ్స్ + కమీషన్. ఫోన్ : 96767 58943, 92904 38943 [V- 5264]

■ SBI లైఫ్‌లో అడ్వైజర్స్ / సేల్స్ మేనేజర్స్‌గా చేయుటకు M/F కావలెను. Qlf : 10th + & Rtd. ఎంప్లాయిస్, బిజినెస్ పర్సన్స్, హౌస్‌వైఫ్స్ PM. 15 - 30k. సంప్ర : 63029 77110 [V-1521]

■ సెక్యూరిటిగార్డులు కావలెను. తగరపువలస ఏరియాలో పనిచేయుటకు. జీతము : 10,000/– & ఇతర సదుపాయాలు కలవు. సంప్ర : 70135 82658, 99631 57250 [V-2421]

■ A & A Furniture World Showroom లో పనిచేయుటకు అనుభవం గల Boys & Girls మరియు హౌస్ కీపింగ్ వాళ్ళు కావలెను. ఫోన్ : 70952 40247, 79819 60373 [V- 791903]

■ రిసెప్షనిస్ట్ అటెండెంట్‌గా కావలెను. ఫుల్ టైం / పార్ట్ టైం. శాలరీ నెగోషియబుల్. ఫోన్ : 83175 04311 [V-1514]

■ ఫీల్డ్ సూపర్‌వైజర్స్ కావలెను : సెక్యూరిటీ, హౌస్‌కీపింగ్ సర్వీస్ అనుభవం ఉండాలి. జీతం : 18 వేలు. RSR జగదాంబ - CMR రోడ్, వైజాగ్. ఫోన్ : 77029 59468, 87904 11889 [V-196]

■ ప్రముఖ బ్యాంక్‌లో నైట్ డ్యూటీ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గం॥, ప్రదేశం: కూర్మన్నపాలెం, MVP Colony, పెదవాల్తేరు (నైట్), ద్వారకానగర్ (జనరల్).✆ 91826 46763 [B-510]

■ టెలికాలర్స్ / ఆఫీస్ అసిస్టెంట్స్ సీనియర్స్ / ఫ్రెషర్స్ అక్కయ్యపాలెం, ఆఫీస్ నందు జీతం, మంచి ఇన్సెంటివ్స్, బైక్ ఫండ్స్‌పై వర్క్ చేయుటకు వెంటనే కావలెను. 94925 24807 [V- 791849]

■ ★★₹ 2000/- GST లైసెన్స్‌తో ఫైనాన్స్/ కిరాణా/ రియల్ ఎస్టేట్ కాల్ సెంటర్ జాబ్ ★ రోజూ ఆదాయం ★ M/F 18 to 72, Govt. ఎంప్లాయీస్‌కు ఫైనాన్స్/హౌసింగ్ లోన్స్ సంప్ర: మ్యారేజ్ బ్యూరో ప్రసాద్. ✆ : 73823 72672 ★★ [R-803]

■ ప్రముఖ కేబుల్ సంస్థ వైజాగ్ నందు ఫీల్డ్ వర్క్ చేయుటకు వర్కర్స్ కావలెను.(Male) చదువు అవసరం లేదు, వ:8-40సం॥, జీ:10-15వేలు, భోజన వసతి+PF+ESI.✆ 8341024265, 9989895922 [G-782060]

■ Wanted Female Teachers Subject Teachers English, Maths, Social & science, Telugu, Hindi, P.E.T. Female for Classes 4th to 7th Std. Old Post Office. Ph : 79932 65416 [V- 791954]

■ మీ ఇంటివద్దనే వుంటు మా కంపెని ఓల్డ్ రికార్డ్స్ చూసి న్యూ రికార్డ్స్ వ్రాయుటకు స్త్రీ/పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం:12000. ఫోన్: 8374272245 [G-105]

■ IT Placements (Software Jobs) in MNC's For Freshers and Experienced, Good Communication Skills are Required. Cont : 99499 08738 [V-9718]

■ నిరుద్యోగులకు కారు టెక్నీషియన్, కారు సేల్స్ అసిస్టెంట్స్, Hotel Industry Chef, Food Associate, కంప్యూటర్, టైపింగ్, ఇంగ్లీష్ కోర్సులకు ఉచిత శిక్షణ, హాస్టలు, ఉద్యోగము కల్పించబడును. వయస్సు : 18-30 సం॥, వైజాగ్. ఫోన్ : 90143 50860, 97047 04848 [V-9717]

■ నిరుద్యోగులకు సువర్ణావకాశం : జీవితంలో స్థిరపడాలంటే అధిక ఆదాయం పొందడానికి ప్రముఖ సంస్థలో పనిచేయుటకు సిబ్బంది కావలెను. అసిస్టెంట్ జనరల్ మేనేజర్స్, చీఫ్ మార్కెటింగ్ మేనేజర్స్, వయసు – 35+, Rtd. Govt & Pvt. ఇన్సూరెన్స్ 3 సం॥ అనుభవం, జీతం + ఇన్సెంటివ్స్ మీ అర్హతను బట్టి గ్రేడింగ్, అదేరోజు ఇంటర్వ్యూలో నిర్ణయిస్తాం. ఫోన్ : 99854 61280 / 83339 69355 [V- 587]

■ ప్రముఖ Online కంపెనీకి విశాఖపట్నం జిల్లా లో Door Delivery &Cash Collection Executives, ఏజెంట్స్, డీలర్స్ కావలెను. టూ వీలర్ తప్పనిసరి. 8555928893, 6305917448. [T-1168617]

■ వైజాగ్ సిటీలో పనిచేయుటకు ఫీల్డ్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ, హౌస్‌కీపింగ్, ఫార్మసీ, నాన్ ఫార్మసీ బ్యాంకులు, బిల్లింగ్ మరియు సేల్స్ పర్సన్స్ M/F కావలెను. సంప్ర: 7382324158 [G-697]

■ వైజాగ్‌లో ప్రముఖ కేబుల్ సంస్థ నందు పనిచేయుటకు ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. సెక్యూరిటీ ఫీల్డ్ అనుభవం ఉన్నవాళ్ళకు ప్రాధాన్యత. 8341024265, 6300950372 [G-782217]

■ In Vizag Hospital Required Marketing Managers, Front Office, Nursing Staff at Vizag Zilla Parisath Junction. Good Salary Interview on 9-10-2022. Contact. ✆ 96525 67886. [OA-564]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

టవర్ లేకుండానే ఇంటర్‌నెట్ సేవలు



ఫ్రీడం బాక్స్ సహాయంతో విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు బోధిస్తున్న స్వేచ్ఛ సంస్థ ప్రతినిధి



చిన్నారులతో స్వేచ్ఛ ఫౌండేషన్ ప్రతినిధుల బృందం

- యాంటినాల ఏర్పాటు
- గ్రామస్తులకు అందుబాటులో సెల్ సిగ్నల్స్
- స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ సేవలు

రాజవొమ్మంగి: మండలంలోని మారుమూల (సెల్ సిగ్నల్ లేని లోతట్టు ప్రాంతం) దొడ్డి గ్రామంలో విజయవాడ కృష్ణలంకకు చెందిన స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ ఇంటర్నెట్, సెల్ సేవలను శనివారం అందుబాటులోకి తెచ్చింది. సెల్‌టవర్ లేకుండానే గ్రామంలో నాలుగు చోట్ల ప్రత్యేక యాంటినాలు ఏర్పాటు చేసి సెల్‌ఫోన్ సదుపాయం, కంప్యూటర్ ద్వారా వీడియోలు డౌన్‌లోడ్, పిల్లలకు పాఠ్యాంశాలను డౌన్‌లోడ్ చేసుకొనేలా ఏర్పాట్లు చేసింది. ఇందుకోసం స్వేచ్ఛ సంస్థ రూ.లక్ష ఖర్చుచేసింది. సెల్ టవర్లు లేకుండా తమకు సెల్, ఇంటర్నెట్ సదుపాయం కల్పించినందుకు స్థానిక ప్రజలు, సర్పంచ్ లోతా రామారావు స్వచ్ఛసంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ జనరల్ మేనేజర్ శ్రీపథ్ మాట్లాడుతూ ఫ్రీడం బాక్స్ పేరుతో ఏర్పాటు చేసిన ఈ సదుపాయాలను స్వేచ్ఛ అనే పాస్‌వర్డ్ ఉపయోగించి మూడు కిలోమీటర్ల పరిధిలో ఎవరైనా పొందవచ్చన్నారు.వీడియోలు డౌన్‌లోడ్ చేసుకొని వీక్షించవచ్చన్నారు. బాల స్వేచ్ఛ పేరుతో 5వ తరగతి నుంచి 10వ తరగతి పిల్లలకు ఉపయోగపడే పాఠ్యాంశాలను కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. వీటి ద్వారా ఆయా పాఠశాలల్లో పిల్లలకు ఆన్‌లైన్ క్లాసులు, డిజిటల్ క్లాసులు కొనసాగించవచ్చన్నారు.

నాడు-నేడుతో విద్యాలయాల అభివృద్ధి



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ రూరల్: నాడు-నేడుతో విద్యాలయాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.1.32కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పాల్గుణ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాడు-నేడుతో పాఠశాలలు, కళాశాలల్లో కార్పొరేట్‌కు దీటుగా మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో కళాశాలలో ప్రహరీ, తాగునీరు, మరుగుదొడ్లు తదితర పనులతో పాటు తరగతి గదుల్లో అధునాతన బ్లాక్‌బోర్డులు, ఫ్యాన్లు, బెంచీల ఏర్పాటు చేపట్టనున్నట్టు తెలిపారు. నాణ్యతతో పనులు వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు సదుపాయాలు కల్పించాలన్నారు. ఎంపీపీ ఉషారాణి, వైస్ ఎంపీపీ రామన్న, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజారమేష్, ఎంపీటీసీ భీమరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు కిరణ్, రఘునాథ్ పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

చింతపల్లి: ప్రేరణ కార్యక్రమంలో భాగంగా కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్ కిశోర్ తెలిపారు. ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్థానిక వైటీసీలో శనివారం నిర్వహించిన ఎంపిక కార్యక్రమంలో చింతపల్లి, గూడెంకొత్తవీధి, కొయ్యూరు, జి మాడుగుల మండలాలకు చెందిన 220 మంది యువతీ యువకులు పాల్గొన్నారు. వీరిలో 55 మందిని ఎంపిక చేసినట్టు ఏఎస్పీ తెలిపారు. ఉపాధి అవకాశాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సీఐ అశోక్ కుమార్, ఎస్ఐ సరీఫ్ మహ్మద్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎస్పీ ప్రతాప్ కిషోర్

మన్యంలో కొత్తరకం గుమ్మడి సాగు

దుంబ్రిగుడ: మండలంలోని పోతంగి పంచాయతీ కేంద్రంలో ఈ ఏడాది ఓ గిరిజన రైతు కొత్తరకం గుమ్మడి సాగు చేట్టారు. గ్రామానికి చెందిన పీటీజీ గిరిజనుడు గాసిరాం ఒడిశా రాష్ట్రం పాడువ వారపు సంతలో విత్తనాలు కొనుగోలు చేసి, హైబ్రిడ్ గుమ్మడి సాగు చేస్తున్నారు. సాధారణంగా లభించే గుమ్మడి పిందె దశలో ఆకుపచ్చరంగులో ఉంటుంది. ఈ హైబ్రిడ్ గుమ్మడి పిందె దశలోనే పసుపు రంగులో ఉంటోంది. దీనిని చూసిన మన్యం వాసులు ఆశ్చర్యపోతున్నారు.



కాపులో ఉన్న గుమ్మడి

వ్యక్తి అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు



లోవరాజు (ఫైల్)

పాడేరు రూరల్ : రెండు రోజులుగా ఆచూకి లభ్యం కానీ ఓ వ్యక్తి అదృశ్యంపై పాడేరు పోలీసులకు ఫిర్యాదు అందింది. పాడేరు పట్టణంలోని నీలకంఠనగర్ వీధిలో నివాసముంటున్న వడ్డాది లోవ రాజు(33) అనే వ్యక్తి ఈ నెల 7న ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. రెండు రోజులుగా ఆయన ఇంటికి తిరికి రాలేదు. దీంతో అతడి ఆచూకి కోసం మేనమామ దలాయి కొండబాబు ఫిర్యాదు చేసినట్టు పాడేరు ఎస్ఐ లక్ష్మణ్ శనివారం సాయంత్రం విలేకరులకు తెలిపారు. అతడి ఆచూకి తెలిస్తే 9440904230 నంబర్‌కు సమాచారం అందజేయాలన్నారు.

గోతిలో పడి చిన్నారి మృతి



మృతి చెందిన చిన్నారి

చింతపల్లి: మండల కేంద్రంలో శుక్రవారం గోతిలో పడిన 4వ తరగతి విద్యార్థిని మృతి చెందింది. సంఘటనకు సంబంధించిన వివరాలివీ.. ఈకో పల్పింగ్ యూనిట్ సమీపంలో పూరింట్లో నివసిస్తున్న చెందా వీరన్న, కొండమ్మ దంపతులు కుమార్తె జీవిత(9) స్థానిక ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతుంది. ఈకో పల్పింగ్ యూనిట్ సమీపంలో ఆటలాడుతూ ప్రమాదవశాత్తు అక్కడున్న 9 అడుగుల గోతిలో పడి చిన్నారి మృతి చెందినట్టు కుటుంబీకులు చెప్పారు.

పసర మందుతో చిన్నారికి అస్వస్థత

చింతపల్లి రూరల్: అనారోగ్యంతో బాధపడుతున్న శిశువుకు పసర మందు పట్టించడంతో తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన శనివారం జరిగింది. జి.కె.వీధి మండలం కాకనూరుకి చెందిన పండయ్య, శంకరమ్మ దంపతులకు చెందిన ఏడు నెలల చిన్నారికి జలుబు, దగ్గు, జ్వరం రావడంతో శుక్రవారం నాటు వైద్యులను ఆశ్రయించారు. పసర మందు పట్టించడంతో పాటు పొట్ట భాగంలో వేడి పాలు పోయడంతో బొబ్బలు ఏర్పడ్డాయి. అస్వస్థతకు గురైన చిన్నారిని చింతపల్లి ఆస్పత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు చిన్న పిల్లల వైద్య నిపుణుడు నరేష్ చెప్పారు.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శిశువు

అరకులోయ అందాలు అద్భుతం

తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కమిషన్ మెంబర్ నడిపల్లి ఆనందరావు



ఐటీడీఏ అతిథి గృహం వద్ద పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఆనందరావు

అరకులోయ రూరల్ : ఆంధ్రా ఊటీ అరకులోయ అందాలు అద్భుతంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కమిషన్ మెంబర్ (జ్యుడీషియల్) నడిపల్లి ఆనందరావు అన్నారు. కుటుంబ సమేతంగా ఆయన శనివారం స్థానిక పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ జి.డి.బాబు, పోలీసు సిబ్బంది ఆయనకు గౌరవ వందనం చేశారు. అనంతరం గిరిజన మ్యూజియం, కాఫీ హౌస్, పద్మాపురం గార్డెన్ తదితర ప్రాంతాలను తిలకించారు. ఈసందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ ఇక్కడి ప్రకృతి రమణీయత సందర్శకులను కట్టిపడేస్తుందని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ వేణుగోపాల్ తదితరులున్నారు.

సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన

- పాడేరు, రంపచోడవరం నియోజకవర్గాల్లోని గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం
- ఎమ్మెల్యేలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, నాగులపల్లి ధనలక్ష్మికి ఘన స్వాగతం



గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి



దిరిసినపల్లిలో గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

చింతపల్లి: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని అంతర్ల, నుంచించిపూడి, డైలీనగర్ గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని 232 గడపలను ఎమ్మెల్యే సందర్శించారు. గ్రామస్తులను ఆత్మీయంగా పలకరించి, ఇంటింటికీ వెళ్లి యోగ క్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల అమలుతీరుపై అరా తీశారు. గ్రామస్తులు ఆమెను ఘనంగా స్వాగతం పలికారు. అమ్మఒడి, వైఎస్సార్ చేయూత, ఆసరా, రైతు భరోసాతో పాటు అన్ని సంక్షేమ పథకాలు సకాలంలో అందుతుండడంతో లబ్ధిపొందుతున్నామని గ్రామస్తులు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వద్ద ఆనందం వ్యక్తం చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని, సంక్షేమమే ధ్యేయంగా ప్రజారంజక పాలన అందిస్తున్నారన్నారు. పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పథకాలు అమలులో అధికారులు ఎటువంటి నిర్లక్ష్యం చేయడం తగదని ఆమె అన్నారు. ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ పుష్పలత, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రవి, జిల్లా ప్రధాన కార్యదర్శులు సుధాకర్, గణబాబు తదితరులు పాల్గొన్నారు.

దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న సంక్షేమ పథకాలు: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

రంపచోడవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని పోక్స్‌పేట సచివాలయం పరిధిలోని దిరిసినపల్లి, సుద్దగొమ్ము, చెలకవీధి, కె.ఎర్రపాలెం, పోక్స్‌పేట గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం ఎమ్మెల్యే ధనలక్ష్మి , పార్టీ నాయకులతో కలిసి నిర్వహిచారు. 240 గడపలను ఆమె సందర్శించారు. గ్రామస్తులు ఆమెను ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపకు వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల అమలుతీరుపై ఆరా తీశారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలను వారికి వివరించి, కరపత్రాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి, మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. ఆయా గ్రామాల పరిధిలో పలు సమస్యలను గిరిజనులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ బంధం శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామన్నదొర, సర్పంచ్‌లు బోజ్జయ్య, నాగన్న దొర, ఎంపీటీసీ సభ్యుడు వంశీ, నాయకులు రామకృష్ణ, కుమారి, స్వామిదొర, రమేష్, విజయశాంతి, పూజ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రేపు గ్రామాల్లో గడప గడపకు

అడ్డతీగల: అడ్డతీగల మండలం రాయపల్లి సచివాలయం పరిధిలోని రాయపల్లి, వెదురునగరం, చిన్నవడిశకర్ర గ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు అడ్డతీగల సొసైటీ చైర్మన్ తోట రాజేశ్వరరావు తెలిపారు. రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొవాలని కోరారు.

నేడు వాల్మీకి మహర్షి జయంతి

రంపచోడవరం: వాల్మీకి మహర్షి జయంతిని నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆదివారం నిర్వహించనున్నట్టు ఆదివాసీ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వరప్రసాద్ రావు శనివారం ప్రకటనలో కోరారు. ప్రతి మండల కేంద్రంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులను ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు.

ఘనంగా ముగిసిన కామాక్షమ్మ ఉత్సవాలు



పురవీధుల్లో ఊరేగిస్తున్న కామాక్షమ్మతల్లి విగ్రహం

సాక్షి,పాడేరు : పాడేరు పట్టణంలోని బంగారు వర్తకులు, విశ్వ బ్రాహ్మణ కుటుంబాలు సంయుక్తంగా నిర్వహించిన కామాక్షమ్మ ఉత్సవాలు శనివారంతో ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా కామాక్షమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడేరు పురవీధుల్లో కామాక్షమ్మతల్లి విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా ఊరేగించారు. అనంతరం చిలకలమామిడి గెడ్డలో నిమజ్జనం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

డ్రైవర్, కండక్టర్ల నిర్లక్ష్యం.. ప్రయాణికుల పాట్లు

ముంచంగిపుట్టు: ముంచంగిపుట్టు నుంచి పాడేరు వెళ్లే పాడేరు డిపోకు చెందిన బస్సు శనివారం నాలుగు రోడ్ల కూడలిలో ఆపకుండా వెళ్లిపోవడంతో ప్రయాణికులు పరుగులు తీశారు. ప్రయాణికులు ఉన్నా బస్సు డ్రైవర్, కండక్టర్ ప్రవర్తించిన తీరు పట్ల ప్రయాణికులు మండిపడుతున్నారు. నాలుగు రోడ్ల జంక్షన్‌లో బస్సు నిలపాల్సి ఉన్నా పోలీసు స్టేషన్ వద్ద బస్సు నిలపడంతో చంటి పిల్లలతో, లగేజీలతో వర్షంలో అవస్థలు పడుతూ ఎక్కాల్సి వచ్చిందని. దీనిపై డ్రైవర్, కండక్టర్‌ను ప్రశ్నిస్తే దురుసుగా మాట్లాడారని చెప్పారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రయాణికులు ఉన్న చోట బస్సును ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.


70 మందికి కంటి వైద్య పరీక్షలు



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

మారేడుమిల్లి: వై.రామవరం మండలం గుర్తేడు పీహెచ్‌సీలో డాక్టర్ ఆనంద్ సత్యతేజ్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 70 మంది రోగులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 50 మందికి దృష్టి లోపం ఉన్నట్టు గుర్తించారు. నలుగురికి అపరేషన్ నిమిత్తం రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి, మరొకరికి పెద్ద అపరేషన్ నిమిత్తం కాకినాడ తరలించారు. అప్తాలమిక్ అధికారి ఏసుపాదం, ఏపీహెచ్‌ఈవో లక్ష్మణ్, హెచ్‌వీలు కృష్ణవేణి, సర్వంత బాయ్, ఏఎన్‌ఎం, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం



పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి నాయుడు

దుంబ్రిగుడ: వికేంద్రీకరణతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి బురిడి కొములునాయుడు అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయడ మే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. ఈ మేరకు మూడు రాజధానులపై ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని అన్ని వర్గాలు మద్దతు పలుకుతుండగా, టీడీపీ నాయకులు వ్యతిరేకించడం సరికాదన్నారు. వికేంద్రీకరణ నిర్ణయాన్ని అడ్డుకునేందుకు ప్రతిపక్ష నాయకులు అనేక ఇబ్బందులు సృష్టిస్తున్నారన్నా రు. వికేంద్రీకరణతోనే అన్ని ప్రాంతాల అభివృద్ధి చెందుతాయన్నారు.

శ్రమదానంతో రోడ్డు పనులు



శ్రమదానంతో రోడ్డు పనులు చేస్తున్న గ్రామస్తులు

జి.మాడుగుల: గత కొన్ని రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు కుంబిడిసింగి- అండంగిసింగి రోడ్డు మార్గంలో గల పైపులబ్రిడ్జి దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. శనివారం స్థానికులు శ్రమదానంతో మరమ్మతు పనులు చేపట్టారు. రోడ్డు మార్గంలో పైపుబ్రిడ్జి లోపల భాగం, అప్రోచ్‌రోడ్డుకు వరదనీటికి గండిపడింది. దీంతో ఈ మార్గంలో ప్రమాదకరంగా తయారు కావడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. మత్స్యపురం నుంచి కుంబిడిసింగి, పెదలోచలి పంచాయతీల్లో పలు గ్రామాలకు ఇదే రహదారి కావడంతో వాహన రాకపోకలకు పెద్ద సమస్యగా మారింది. కుంబిడిసింగి సర్పంచ్ కృష్ణమూర్తి, ఎంపీటీసీ సభ్యుడు రామారావు ఆధ్వర్యంలో అండంగిసింగి, ఇతర గ్రామాల యువత ముందుకొచ్చి శ్రమదానంతో గోతులను పూడ్చి, అప్రోచ్ రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు.

విస్తృతంగా వాహనాల తనిఖీ



వాహన పత్రాలు పరిశీలిస్తున్న ఎస్‌ఐ మోహన్‌కుమార్

రంపచోడవరం: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో ఎస్‌ఐ మోహన్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనచోదకులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని, వాహన పత్రాలు తమ వెంట ఉంచుకోవాలని సూచించారు. వాహన చోదకులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాని ఆదేశించారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు.

ఆదివాసీలకు న్యాయం చేయాలి



సమావేశంలో పాల్గొన్న ఆదివాసీలు

జి.మాడుగుల: పాడేరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ఆదివాసీ సంఘం నాయకులు, ఆదివాసీలు చింతపల్లి మండలం పెదబరడ పంచాయతీ చింతలూరు గ్రామంలో శనివారం సమావేశమయ్యారు. సంఘం నాయకులు శరభనాయుడు, శ్రీను, రమణబాబు, కృష్ణ, చిన్నారావు మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనులకు (పీవీటీజీ) ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారన్నారు. ఆదివాసీలకు న్యాయం చేయాలన్నారు. మాతృభాషా వలంటీర్లు (కోదు, ఆదివాసీ, ఒరియా, కొండ)ను రెన్యూవల్ చేయాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడికి పరామర్శ



రాందాస్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎస్టీ కమిషన్ చైర్మన్ రవిబాబు

దుంబ్రిగుడ: అరమ పంచాయతీ తుంబ్రుంగుడలో వైఎస్సార్‌సీపీ నాయకుడు తాంగుల రాందాస్ తండ్రి సంస్మరణ సభ శనివారం జరిగింది. గ్రామ పర్యటనలో ఉన్న ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు రాందాసును కలిశారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామస్తులను కలిసి సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగ నాయకుడు సురేష్, మాజీ సర్పంచ్ చిన్నారావు, ఎంపీటీసీలు ఆనంద్, విజయ్‌కుమార్, నాయకులు పరశురాం, తుమ్‌నాథ్, భాస్కరరావు, కాసులమ్మ తదితరులున్నారు.

వచ్చే నెల 8న 'అడవితల్లికి హారతి'

అడ్డతీగల: మన్యంలో అడవి తల్లికి హారతి కార్యక్రమాన్ని వచ్చే నెల 8న (పౌర్ణమి రోజున) నిర్వహించనున్నట్టు పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త కొండవీటి జ్యోతిర్మయి చేతుల మీదగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం తాజంగి గ్రామం సమీపంలోని దొంతులమ్మ కొండపై ఈ కార్యక్రమాన్ని ఆరోజు సాయింత్రం 4 గంటలకు ఏర్పాటుచేశారన్నారు. నవంబర్ 8న ఉదయం స్నానాలాచరించి రామనామ జపం, దీపారాధన చేసుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లోగాని, పొలంలోగాని మొక్కలు నాటాలని, ఉదయం 6గంటల్లోగా దీపారాధన చేసుకోవాలని సూచించారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



ఆటో డ్రైవర్లకు సూచనలిస్తున్న ఎస్‌ఐ దుర్గాప్రసాద్

వీఆర్ పురం: పరిమితికి మించి ప్రయాణికులను ఆటోల్లో తీసుకెళ్తే చర్యలు తప్పవని ఎస్‌ఐ టి.దుర్గాప్రసాద్ అన్నారు. రేఖపల్లి క్రీడా మైదానంలో శనివారం ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నిర్మూలనపై, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు విధిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. సంబంధిత ధ్రువపత్రాలను విధిగా రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు.

సర్వే సిబ్బందికి సహకరించాలి



రాజుపేటలో గృహ సర్వే చేస్తున్న సిబ్బంది

వీఆర్ పురం: గృహ సర్వే సిబ్బందికి నిర్వాసితులు సహకరించాలని తహసీల్దార్ ఎస్.శ్రీధర్ అన్నారు. మండలంలోని పోలవరం ప్రాజెక్ట్ ముంపు పరిధిలోని రాజుపేటకాలనీకి సంబంధించి రాజుపేట గ్రామ సచివాలయంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రాథమికంగా గృహ సర్వే చేపడుతున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా సర్వే సిబ్బంది ఇంటి యజమాని వివరాలతో పాటు, ఇంటి పన్ను రశీదు, ఆధార్, కరెంట్ బిల్లు తదితర వివరాలు సేకరించి నమోదు చేసుకుంటారన్నారు. అనంతరం సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు. సర్వే సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతులు



ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబుకు వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయ సంఘం నేతలు



చైర్మన్ రవిబాబుకు సమస్యలు విన్నవిస్తున్న వైటీసీ కార్మికులు

దుంబ్రిగుడ: మండల కేంద్రంలో శనివారం పర్యటించిన ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబును గిరిజన ఉపాధ్యాయుల సంఘం నాయకులు కలిసి పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. అర్హులకు డిప్యూటీ డీఈవోలుగా పదోన్నతులు కల్పించాలని, ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న పీఈటీలను స్కూల్ అసిస్టెంట్‌లుగా అప్‌గ్రేడ్ చేయాలని వినతిలో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన చైర్మన్ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఎంఈవో త్రినాథ్‌రావు, నాయకులు నందో, జలంధర్ తదితరులున్నారు.

అరకులోయ రూరల్: అరకులోయ పర్యటనలో భాగంగా ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబును వైటీసీ(యువజన శిక్షణ కేంద్రం) కార్మికులు కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. వైటీసీలో పనిచేస్తున్న స్వీపర్లు, వాచ్‌మెన్‌లకు 11 నెలలుగా జీతాలు చెల్లించడం లేదని, కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ కుంభా రవిబాబు మాట్లాడుతూ ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చి బకాయి వేతనాలు సకాలంలో అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు కార్మికులు సిమో, గౌరమ్మ, దామోదర్, పద్మ తదితరులు చెప్పారు. వినతిపత్రం అందజేసిన వారిలో వైఎస్సార్‌సీపీ నాయకులు చిన్నరావు, సుందర్ రావు, ప్రకాష్ తదితరులున్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



సభకు హాజరైన సీఐటీయూ సభ్యులు

రాజవొమ్మంగి: స్థానిక విద్యావనరుల కేంద్రం వద్ద సీఐటీయూ మండల మహాసభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నాయకురాలు ఎం.వాణిశ్రీ, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరడాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మికులు, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. సీఐటీయూ మండల అధ్యక్ష కార్యదర్శులుగా వెంకటలక్ష్మి, రామరాజు, ఉపాధ్యక్షులుగా లక్ష్మిశ్రీ, శ్రీను, సహాయకార్యదర్శిగా చంద్రావతి, రాంబాబు, రమణమ్మతో సహ 14 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

ఆరోగ్య కేంద్రానికి మహర్దశ

- అందుబాటులో రానున్న కిలగాడ నూతన పీహెచ్‌సీ
- తీరనున్న భవన, వైద్య సేవల సమస్య
- గిరిజనుల హర్షాతిరేకాలు



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న కిలగాడ పీహెచ్‌సీ

ముంచంగిపుట్టు: కిలగాడ పంచాయతీ కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన పనులు అన్ని హంగులు పూర్తి చేసుకొని నెల రోజుల్లో అందుబాటులోకి రానుంది. ఎన్నో ఏళ్లగా పీహెచ్‌సీకి భవన సమస్యతో వైద్య సిబ్బంది, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతూ వచ్చారు. ఆ సమస్యలు త్వరలోనే తీరనున్నాయి. ప్రస్తుతం పీహెచ్‌సీలో పెయింటింగ్, విద్యుత్ వైరింగ్, టైల్స్ పనులు జరుగుతున్నాయి. పీహెచ్‌సీ భవనాన్ని నెలాఖరులోగా ప్రారంభించి, అందుబాటులో తీసుకురానున్నట్టు వైద్య శాఖ అధికారులు తెలిపారు.

156 గ్రామాల గిరిజనులకు అందుబాటులో సేవలు

కిలగాడ పీహెచ్‌సీ నిర్మాణానికి ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ద్వారా రూ.90లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. భవన నిర్మాణ పనులు 80 శాతం పనులు పూర్తి చేసుకొని ఏడాదిపైగా కావస్తున్నా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా పనుల్లో కొంత ఆలస్యమవడంతో సర్పంచ్ శివశంకర్, స్థానికులు కలెక్టర్ సుమిత్ కుమార్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన కలెక్టర్ కాంట్రాక్టర్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులతో మాట్లాడి పనులు వేగంగా పూర్తి చేసి పీహెచ్‌సీని అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. దీంతో హుటాహుటిన కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేశారు. మరో నెల రోజుల్లో పీహెచ్‌సీ అందుబాటులోకి రానుంది. పీహెచ్‌సీ పరిధిలో కిలగాడ, బంగారుమెట్ట, దార్రెల, పెదగూడ, ఏనుగురాయి, కర్రిముఖీపుట్టు, వనభసింగి, జర్రెల గ్రామ సచివాలయాలకు చెందిన 156 గ్రామాలకు చెందిన 30వేల మందికిపైగా గిరిజనులకు వైద్య సేవలు అందుబాటులో రానున్నాయి. ప్రస్తుతం సబ్ సెంటర్ భవనంలో పీహెచ్‌సీకి చెందిన 15 మంది వైద్య సిబ్బంది, 35 మంది ఫీల్డ్ వైద్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. పీహెచ్‌పీ భవనం అందుబాటులోకి వస్తే సిబ్బందికి, రోగులకు భవన సమస్య తీరుతుండడం వల్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.



పీహెచ్‌సీలో టైల్స్ పనులు జరుగుతున్న దృశ్యం

నెలాఖరులోగా ప్రారంభం



పీహెచ్‌సీలో ప్రస్తుతం పెయింటింగ్, విద్యుత్ వైరింగ్, టైల్స్ పనులు జరుగుతున్నాయి. నెలాఖరు కల్లా పీహెచ్‌సీ ప్రారంభం కానుంది. ఈ పీహెచ్‌సీ పరిధిలో సుమారు 156కు పైగా గ్రామాలున్నాయి. కొన్నేళ్లుగా చిన్న భవనం కావడంతో అవస్థలు పడుతూ విధులు నిర్వహించాల్సి వచ్చేది.ఇప్పుడు ఆ సమస్యలు తొలగిపోనున్నాయి.

–ఎస్.రమేష్, వైద్యాధికారి, కిలగాడ పీహెచ్‌సీ, ముంచంగిపుట్టు మండలం

వరి, జీడి పంటలకు సస్యరక్షణ చర్యలు



పంటకు ఎరువు వేస్తున్న రైతు

కొయ్యూరు: మండలంలో చాలా రోజుల తరువాత ఎండ బాగా కాసింది. శనివారం ఉదయం కొద్దిసేపు ఎండ కాసింది. తరువాత కారుమేఘాలు కమ్ముకున్నాయి.మళ్లీ వర్షాలు వచ్చేస్తాయని భావించారు.అయితే కొద్దిసేపటికి మేఘాలు చెదిరిపోయాయి. సూరీడు దర్శనమిచ్చాడు. దీంతో రైతుల్లో సంతోషం నెలకొంది. కనీసం పది రోజుల వరకు వర్షాలు కురవకుండా ఉంటే జీడితోటల్లో పెరిగిన తుప్పలను నరకించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులు చూస్తున్నారు. మండలంలో 70శాతం మంది రైతులకు జీడి తోటలున్నాయి. వాటి సస్యరక్షణ చర్యల్లో రైతులు నిమగ్నమయ్యారు. వరి పండించే రైతులు కూడా ఎరువులు వేస్తున్నారు. కలుపు తొలగించి వరికి ఎరువులు వేస్తారు. వర్షాల కారణంగా అది జరగలేదు. ఇప్పుడు వర్షాలు తగ్గడంతో రైతులు పనులు చేపడుతున్నారు.